

## సింహం

మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం
**ఆదాయం: 11 వ్యయం: 11**
**రాజపూజ్యం: 3 అవమానం: 6**

**చైత్రం:** సమాజంలో పలుకుబడి పెరుగుతుంది. కుటుంబంతో సంతోషంగా ఉంటారు. పెద్దల సలహాలను పాటిస్తారు. సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు.

**వైశాఖం:** గ్రహస్థితి అనుకూలంగా ఉంది. ప్రారంభించిన పనులు తొందరగా పూర్తిచేస్తారు. పలుకుబడితో పనులు నెరవేరుతాయి. నలుగురికి సాయం చేస్తారు. వ్యాపారులకు మంచి సమయం. సంతృప్తిగా ఉంటారు.

**జ్యేష్ఠం:** ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతారు. ఆదాయం పెరుగుతుంది. అవసరానికి డబ్బు చేతికి అందుతుంది. విద్యార్థులకు అనుకూల సమయం. చదువులో రాణిస్తారు. బంధువులతో పనులు నెరవేరుతాయి.

**ఆషాఢం:** ఉద్యోగులకు పై అధికారులతో సంబంధాలు పెరుగుతాయి. తోటి వారితో కొన్ని ఇబ్బందులు తలెత్తుతాయి. స్థానచలనం, ఉద్యోగ మార్పు సూచన. స్నేహితులు, ఆత్మీయులతో కొన్ని పనులు నెరవేరుతాయి.

**శ్రావణం:** ఆచితూచి నిర్ణయాలు తీసుకోవడం అవసరం. ఆరోగ్యంపై శ్రద్ధ నిలుపుతారు. వివాదాలకు తావివ్వకుండా పనులపై దృష్టి సారించండి. భూ వ్యవహారంలో ఇబ్బందులు ఏర్పడతాయి.

**భాద్రపదం:** వాహన, భూ వ్యవహారాలు కలిసి వస్తాయి. కొత్త పరిచయాలతో పనులు నెరవేరుతాయి. స్థిర, చరాస్తుల తగాదాలు పరిష్కారం అవుతాయి. ఉద్యోగులకు అధికారుల ఆదరణ లభిస్తుంది.

**ఆశ్వయుజం:** సంయమనంతో పనులు చేస్తారు. పలుకుబడితో కొన్ని పనులు నెరవేరుతాయి. సహోద్యోగులు, పై అధికారుల ప్రోత్సాహంతో లబ్ధి చేకూరుతుంది. పెద్దల సలహాలు పాటించడం ద్వారా మేలు కలుగుతుంది.

**కార్తికం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా కొనసాగుతాయి. ప్రారంభించిన పనులు త్వరగా పూర్తవుతాయి. జీవిత భాగస్వామితో సంతోషంగా ఉంటారు. కుటుంబ పిల్లల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంటారు.

**మార్గశిరం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా కొనసాగుతాయి. భాగస్వాములతో సత్సంబంధాలు ఉంటాయి. ఆరోగ్యం స్థిరంగా ఉంటుంది. రాబడి పెరుగుతుంది. బంధుమిత్రుల సహకారం లభిస్తుంది.

**పుష్యం:** ఆరోగ్యం స్థిరంగా ఉంటుంది. ఆదాయం క్రమంగా పెరుగుతుంది. స్నేహితులతో పనులు నెరవేరుతాయి. దేవతా, గురుభక్తి పెరుగుతుంది. దూర ప్రయాణాలపై మనసు నిలుపుతారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

**మాఘం:** శ్రమ ఎక్కువైనా.. అందుకు తగిన ఫలితం పొందుతారు. వ్యాపారం లాభసాటిగా కొనసాగుతుంది. ఆరోగ్యంగా ఉంటారు. కార్యసాఫల్యం ఉంటుంది. వివాదాలకు దూరంగా ఉంటారు.

**ఫాల్గుణం:** మిశ్రమ ఫలితాలు ఉంటాయి. ప్రారంభించిన పనులలో చిన్నపాటి ఆటంకాలు ఎదురైనా సకాలంలో పూర్తవుతాయి. అనవసరమైన ఆలోచనలతో కొన్ని విషయాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఆచితూచి స్పందించడం అవసరం.



## కన్య

ఉత్తర 2,3,4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు
**ఆదాయం: 14 వ్యయం: 2**
**రాజపూజ్యం: 6 అవమానం: 6**

**చైత్రం:** ఆత్మీయుల రాకతో ఇల్లు కళకళలాడుతుంది. సంతృప్తిగా ఉంటారు. కొత్త వస్తువులు కొనుగోలు చేస్తారు. సంయమనంతో పనులు పూర్తిచేస్తారు. కుటుంబ పెద్దల సలహాలు, సూచనలను పాటిస్తారు.

**వైశాఖం:** ప్రారంభించిన పనులు అనుకున్న సమయంలో పూర్తవుతాయి. పలుకుబడి పెరుగుతుంది. మానసికంగా సంతృప్తిగా ఉంటారు. ఆస్తుల విషయంలో ఉన్న తగాదాలు పరిష్కారం అవుతాయి. భూమి కొనుగోలు చేస్తారు.

**జ్యేష్ఠం:** వివాహాది శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. నిర్మాణ కార్యక్రమాలు చేపడతారు. కుటుంబంతో సంతోషంగా కాలం గడుపుతారు. సమాజంలో గౌరవ మర్యాదలు లభిస్తాయి. పాత మిత్రులను కలుసుకుంటారు.

**ఆషాఢం:** రాజకీయ, కోర్టు వ్యవహారాలు సానుకూలంగా ఉంటాయి. కొత్త పరిచయాలతో కార్యసాఫల్యం ఉంటుంది. ఉద్యోగులకు అనుకూల స్థానచలన సూచన ఉంది. సహోద్యోగులతో సఖ్యత నెలకొంటుంది. ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తారు.

**శ్రావణం:** ఈ నెలలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. శ్రమ అధికం అవుతుంది. ఖర్చులు పెరుగుతాయి. నెల చివరికల్లా కొన్ని సమస్యలను అధిగమిస్తారు. ఉద్యోగులకు అధికారులతో భేదాభిప్రాయాలు తలెత్తుతాయి.

**భాద్రపదం:** ఈ నెలలో మిశ్రమ ఫలితాలు ఉంటాయి. వ్యాపారులు ఆశించిన లాభాలు అందుకుంటారు. కుటుంబ సభ్యులతో సంతోషంగా కాలం గడుపుతారు. అయితే, ఖర్చులు పెరుగుతాయి. స్నేహితులతో వైషమ్యాలు ఏర్పడతాయి.

**ఆశ్వయుజం:** మిశ్రమ ఫలితాలు ఉంటాయి. ఆదాయం స్థిరంగా ఉంటూ, క్రమంగా పెరుగుతుంది. అన్నదమ్ములతో ఆస్తుల విషయమై ఘర్షణ వాతావరణం నెలకొంటుంది. కొత్త పరిచయాలతో కార్యసిద్ధి ఉంది.

**కార్తికం:** ఈ నెలలో గ్రహస్థితి కొంత అనుకూలంగా ఉంటుంది. చిన్ననాటి మిత్రులు కలుస్తారు. భూముల వ్యవహారం అనుకూలిస్తుంది. కుటుంబ పెద్దల సహకారం లభిస్తుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు హాజరవుతారు.

**మార్గశిరం:** ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తవుతాయి. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. నలుగురిలో గౌరవ మర్యాదలు లభిస్తాయి. ఆరోగ్యంతో ఉంటూ, ఉత్సాహంతో పనులు చేస్తారు.

**పుష్యం:** ఈ నెల అనుకూలిస్తుంది. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు హాజరవుతారు. వృత్తి, వ్యాపారం లాభసాటిగా కొనసాగుతాయి. కొత్త ఒప్పందాలు అనుకూలిస్తాయి.

**మాఘం:** ప్రారంభించిన పనులు లాభదాయకంగా పూర్తవుతాయి. నలుగురికి సాయపడతారు. దీర్ఘకాలంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారం అవుతాయి. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. కార్యసాఫల్యం ఉంది.

**ఫాల్గుణం:** ఆస్తి వ్యవహారాలు ఓ కొలిక్కి వస్తాయి. గృహ నిర్మాణ పనులను చేపడతారు. ఇంటా, బయటా పరిస్థితి అనుకూలంగా ఉంటుంది. ప్రారంభించిన పనులను ఏకాగ్రతతో పూర్తిచేస్తారు. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది.